మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రేషన్ దారుల పట్ల ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం

### రేషన్ కార్డుల్లో నుంచి తీసివేసిన పేర్లు మళ్లీ ఎక్కించాలి

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్13 ప్రభాతవార్త:** బ్రతికుండగానే రేషన్ రాకుండా చేస్తున్న జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్ బియ్యం గత రెండు నెలల నుంచి కొంత మందికి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి బ్రతికుండగానే రేషన్ కార్డులో పేరు లేకుండా చేస్తున్నారని అన్నారు. చనిపోయిన వారి పేర్లతో పాటు బ్రతికున్న వారి పేర్లను కూడా తీసేస్తూ వారికి వచ్చే బియ్యాన్ని జిల్లా అధికారులే రాకుండా చేస్తున్నారని అన్నారు. వెంటనే జిల్లా అధికారులు బ్రతికున్నప్పటికీ తీసేసిన పేర్లను మళ్లీ తిరిగి ఎక్కించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. లేనియెడల కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పోచ్చమ్మ తల్లి బోనాలపండగకు రావాలి



ఆహ్వాన పత్రిక ఇస్తున్న దృశ్యం

**దుబ్బాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** దుబ్బాక మండల పరిధిలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోచ్చమ్మ తల్లి బోనాల పండగా ఉత్సవానికి మంత్రి హరీష్‌రావుని హైదరాబద్ మంత్రి గృహంలో గురువారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అలాగే ఈ నెల 22.23 తేదీల్లో జరుగనున్నా పోచ్చమ్మ తల్లి బోనాల పండగా ఉత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరి గింది. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అస ముత్యం. గౌరవ అధ్యక్షులు కాల్వ లింగము, 14వ వార్డు కౌన్సిలర్ అస యాదగిరి, మున్సిపల్ కోఆప్షన్ కౌన్సిలర్ అస స్వామి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, అస బక్కాయ్య, కాల్వ యాదగిరి, లచ్చపేట నరసింహులు, కమలాకర్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

## అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణలో అందరికీ సమ న్యాయం

### -ఎమ్మెల్యే , రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్

**శివ్వంపేట, ఏప్రిల్13 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితోనే సంక్షేమ పథకాలతో అందరికీ సమ న్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని బిజిలీపూర్ గ్రామంలో స్థానిక సర్పంచి చిట్యాల లక్ష్మీ పోచయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని వారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చెప్పిన వెంటనే పని చేసి చూపే ప్రభుత్వమని అన్నారు. హైదరాబాద్‌లో దేశం గర్వించదగ్గ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని నిర్మించడమే కాకుండా, ఆయన జయంతి సందర్భంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారని వారు అన్నారు. రాష్ట్రంలో దళితులను ఆర్థికాభివృద్ధిలోకి తెచ్చేందుకు దళిత బంధు లాంటి సాహసోపేత సథకం ప్రారంభించి ఒక్కో కుటుంబానికి 10 లక్షల అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కులం మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ సమన్యాయం చేయాలని అంబేద్కర్ కళలు కన్న విధంగా, ఆ విధంగా పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి లక్ష్మీ పోచయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు పి. సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, పార్టీ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరి వీరేశం, మండల బీసీ సెల్ అధ్యక్షులు జి. శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు బాబురావు, చంద్రకళ శ్రీశైలం యాదవ్, బాలమణి నరేందర్, ఉప సర్పంచి షేక్ జాహంగీర్, పంచాయితీ కార్యదర్శి ఎస్. సువర్ణ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అందరికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్

### ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండల పరిధిలోని అకుల లింగాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కుల, మత వర్గ విభాదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క రు కృషి చేయాలని అంబేద్కర్ గొప్ప మహానీయుడని అన్నారు. ఎంపీపీ తనయులు కర్ర రమేష్‌చౌహన్, గ్రామ సర్పంచ్ సతీష్, సత్యపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలి

### కెఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నాయకులు వంశీధర్‌రావు



ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న వంశీధర్‌రావు

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కెఆర్అర్ ఫౌండేషన్ చైర్మన్, బిఅర్ఎస్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని లిమ్రా గార్డెన్‌లో గురువారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపడుతారని తెలిపారు. అల్లా దయతో అందరూ సంతోషంగా ఉండాలన్నారు. సిద్దిపేట ప్రాంతం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. సిద్దిపేట గడ్డ వాసిగా ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోవడానికే ఫౌండేషన్ స్థాపించి పలు సేవ కార్య క్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో కుల, మతాలకు అతీతంగా పేదలను అదుకోవడమే లక్ష్యంగా ఫౌండేషన్ ముందుకు సాగుతుందన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు, బిఅర్ఎస్ నాయకులు ఎండి. ఖదీర్ అలీ, మహ్మద్ యూసుఫ్, ఎజాజ్‌పటేల్, సురేందర్‌గౌడ్, జువన రమేష్, కొండ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

### దామోదర్ రాజనర్సింహ హయాంలోనే

# సింగూరు ప్రాజెక్టుకు మహర్దశ

### మంత్రి హరీష్‌రావు మాటలు అవాస్తవం

### అందోలు-జోగిపేట మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంటో మాట్లాడుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

**జోగిపేట, ఏప్రిల్, 13, ప్రభాతవార్త:** మాజీ ఉపముఖ్య మంత్రి దామోదర రాజనర్సింహ హయాంలోనే సింగూరు ప్రాజెక్టుకు మహర్దశ వచ్చిందని, ఆయన హయాంలోనే వందకోట్లకుపైగా నిధులు కేటాయించి, కాలువల నిర్మాణం చేసి పుల్కల్, అందోలులలో చెరువులు అప్పట్లోనే నింపటం జరిగిందిని, ఆ పనులన్నీకూడా తామే చేసినట్లు మంత్రి హరీష్‌రావు పేర్కొనటం చాలా విడ్డూరంగా ఉందని అందోలు నియోజకవర్గం, జోగిపేట మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, రంగ సురేష్, హరిక్రిష్ణగౌడ్, ఆకుల చిట్టిబాబు, రేఖా ప్రవీన్‌లు విమర్శించారు. గురువారం నాడు జోగిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగూరు నీళ్ల సాగుకు తీసుకువచ్చిన ఘణత మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహదేనన్నారు. ఇకపోతే అభివృద్ధి పనుల విషయానికొస్తే కూడా టిఆర్ఎస్ హయాంలో జరుగుతున్న పనులు అంతంతమాత్రమేనని, పైపై రంగులతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ నూతన భవనానికి నిధులు మంజూరైనా ఇప్పటివరకు ఎందుకు నిర్మించటంలేదని ప్రశ్నించారు. ఇకపోతే డుబల్ బెడ్రూంల విషయానికొస్తే టిఆర్ఎస్ కౌన్సిలర్లు నిరుపేదలకు అందకుండా తమ కుటుంబాలకు దక్కించుకోవటంతోపాటు, వేలాది రూపాయలు డబ్బులు అందచేసినవారికే వాటిని కేటాయించారని ఆరోపించారు. ఈ విషయంలో తమ కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆర్డీవోకు ఫిర్యాదుచేసి కౌన్సిలర్ల కుటుంబాలే డబుల్ బెడ్రూంలు పొందితే ఎలాగని, వారినుంచి వాటిని స్వాధీనం చేసుకొని నిరుపేదలకు అందచేయాలని కోరటం జరిగిందని, అయినా ఎలాంటి స్పందన లేదన్నారు. అందోలు నియోజకవర్గంలో అభివృద్ధి అనేది పేరుగొప్ప-ఊరుదిబ్బ అన్న చందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో అందోలు నియోజకవర్గ, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



తడ్కల్‌లో కుస్తీ పోటీలు జరుగుతున్న దృశ్యం

## తడ్కల్‌లో రేణుక ఎల్లమ్మ జాతర

### -సందడిగా మారిన కుస్తీ పోటీలు

**కంగ్టి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండలంలోని తడ్కల్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలను భక్తులకు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన కుస్తీ పోటీల్లో తలపడేందుకు ఆయా ప్రాంతాల నుంచి మల్లయోదులు తరలివచ్చి పోటీలకు సై అంటూ తలపపడ్డారు. కుస్తీ పోటీలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి యువత పెద్ద సంఖ్యలో ఈలలు వేస్తూ, కేరింతలు కొడుతూ మల్లయోధులను ఉత్సాహపరిచారు. కుస్తీ పోటలో ఆఖరి పోటీ విజేతకు 5 తులాల వెండి కడియాన్ని బహుమానంగా అందచేశారు. గ్రామ సర్పంచన గడ్డం మనోహర్, నాయకులు మల్లేష్‌గౌడ్, చంద్రకాంత్ గౌడ్, అంజ గౌడ్, కృష్ణమూర్తి, సాయిగౌడ్, రమేష్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, సురేష్ గౌడ్, రేణుక ఎల్లమ్మ సేవా సమితి బాధ్యులు పాల్గొన్నారు.

## పోర్జరీ సంతకాలతో బురుగడ్డ పంచాయతీ నిధుల గోల్‌మాల్

### ఉప సర్పంచ్ రేణుకా శేఖులు ఆరోపణ

**కౌడిపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్యవర్గ సభ్యులతో సకాలంలో గ్రామ సభలు పెట్టి గ్రామాభివృద్ధికి సహకారించాల్సి న పంచాయతీ కార్యదర్శి, ఏకంగా సర్పంచ్ భక్తతో కలిసి ఉప సర్పంచ్ సంతకాలను ఒక గ్రామ పారిశుద్ధ్య కార్మికుని చేత పోర్జరీ సంతకాలు పెట్టించి నిధులు గోలుమాలకు ప్రయత్నాలు చేసినట్లు బురుగడ్డ గ్రామ ఉప సర్పంచ్ రేణుకా శేఖులు తీవ్రంగా ఆరోపించారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా చేయాల్సి న పలు అభివృద్ధి పనులకు గాను తనకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండానే గ్రామ సభలు నిర్వహించి తీర్మాణాలు చేసుకోవడమే కాకుండా ఏకంగా తన సంతకాని పోర్జరీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గతంలో ఒక్కసారి పంచాయతీ కార్యదర్శి బ్యాంక్ నుండి నిధులు డ్రా చేయడానికి పంచాయతీ కార్యాలయంలో తనకు తెలుపకుండానే సమావేశం పెట్టి చర్చించుకున్న తర్వాత సర్పంచ్ సంతకం చేసిన చెక్కును తన ఇంటికి చెత్త సేకరణ చేసే కార్మికుడు శ్రీకాంత్‌కు కార ్యదర్శి ప్రశాంత్ ఇచ్చి పంపినాడని ఆమె తెలిపారు. ఆ సమయంలో మా వ్యవసాయ పొలంలో పని చేయడానికి వెళ్లగా, నా భర్త ఇదే విషయం కార్మికునికి చెప్పగా సరే అని వెళ్లి చెక్కుపై పారిశుద్ధ్య కార్మికుడు ఉపసర్పంచ్ సంతకం పోర్జరీ చేసినట్లు భర్త గుర్తించినట్లు ఆమె అన్నారు. ఇలాంటివి ఏన్నో చేసి గ్రామానికి వచ్చే నిధులను సర్పంచ్, కార్యదర్శి కుమ్మకై స్వాహా చేసి ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేసింది. ఇదే విషయమై బురుగడ్డ గ్రామ కార్యదర్శి ప్రశాంత్‌ను వివరణ కోరగా అత్యావసరమై చెక్కుపై పారిశుద్ధ్య కార్మికుడు శ్రీకాంత్ చేత ఉప సర్పంచ్ సంతకం ఫోర్జరీ చేయించిన మాట వాస్తమే అని అన్నారు. కాగా ఫోర్జరీ చేసిన చెక్కు ద్వారా బ్యాంక్ నుండి నిధులు డ్రా చేయడానికి వెళ్లగా బ్యాంక్‌లో చెక్కు చెల్లబాటు కాలేదని కార్యదర్శి తెలిపారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు గ్రామ పంచాయతీని సందర్శించి నిధుల గోలుమాల్‌పై దర్యాప్తు చేసి కారకులకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ రేణక శేఖులు విజ్ఞప్తి చేశారు. వార్డు సభ్యులు మల్లేశం, భిక్షపతి, గోపాల్ పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనుల్లో వేగం పెంచాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో దుబ్బాక నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకం పనులు నత్తనడకన సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అసహనం వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గంలో జరుగుతున్న మన ఊరు మన బడి పథకం పనులపై గురువారం కలెక్టరేట్‌లో ఎంఈవోలు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, నిర్మాణ ఏజెన్సీలు, సర్పంచ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరం ముగిసేలోపె పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. మన ఊరు మన బడి పథకం పనుల్లో నాణ్యతలోపిస్తే సహించేదిలేదన్నారు. ఈజీఎస్ పనుల జనరేట్ చేసిన ప్రతిపాదనల వివరాలను అందించాలన్నారు. ఎంపిడిఓలు, ఎంపిఓలు ఈజీఎస్ పనులపై పర్యవేక్షణ చేయాలన్నారు. హబ్సీపూర్ గురుకుల పాఠశాలలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తి అయ్యే వరకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని మళ్లి సమావేశంలోపు పనుల్లో వేగం పెంచిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డీఏ పిడి చంద్రమోహన్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించాలి

రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవలశాఖ అధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20 వరకు జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను అయన అవిష్కరించి మాట్లాడారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే 101కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి సురేష్‌కుమార్, అగ్నిమాపక కేంద్రీయ అధికారి రాజ్‌కుమార్, అగ్నిమాపక కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దు

### పెండిగ్ కేసుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ శ్వేత



మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ శ్వేత

**హుస్నాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** విధి నిర్వహణలో పోలీసులు ఆలసత్వం వహించవద్దని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత అన్నారు. గురువారం రోజున సిద్దిపేటలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో పెండింగ్ కేసులు, వర్టికల్ కేసులపై ఏసిపి, సిఐలు, ఎస్ఐలను అడిగి తెలుసుకుని కేసులకు సంబందించిన సిడిలు, ఫైల్స్‌ను అడిషనల్ డిసిపి సందెపోగు మహేందర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో బెస్ట్ ర్యాంకింగ్ కొరకు ప్రతీ అధికారి క్వాలిటీ ఇన్విస్టిగేషన్ చేసి ర్యాంకులు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సిసి నంబర్లు త్వరగా తీసుకుని కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించుకోవాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్‌ల కదలికపై నిరంతరం నిఘా పెట్టాలని, ఫోక్సో, మహిళలకు సంబందించిన కేసుల విచారణ 60 రోజుల్లో పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయలని సూచించారు. ట్రయల్ కేసుల్లో షెడ్యూల్ ప్రాకారం సాక్షులను కోర్టులో హాజరుపరచే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఆలసత్వం వహించవద్దన్నారు. అండర్ ఇన్విస్టిగేషన్ కేసులను లిస్ట్ అవుట్ చేసి వచ్చే వారం రోజుల్లో డిస్పోజల్ చేయాలని సిసిఆర్‌పి ఎసిపి చంద్రశేఖర్‌ను ఆదేశించారు. నమోదవుతున్న కేసులను సంబందిత ఎసిపి, సిఐలు విచారణ గురించి ఎస్ఐలను అడిగి తెలుసుకుంటూ ప్రతీ నెల 15 నుండి 20వ తేదీ వరకు కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసే విధంగా చూడాలన్నారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా విచారణ ఉండాలని, చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రాపర్టీ కేసుల్లో రికవరీ శాతం పెంచడంతో పాటు ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ కేసులో టెక్నికల్ ఎవిడెన్స్, సైంటపిక్ ఎవిడెన్స్ ఉండేటట్లు చూసుకోవాలని అప్పుడే నిందితులకు శిక్షలు పడతాయన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సందెపోగు మహేందర్, ఏసిపి వాసాల సతీష్, సిసిఆర్‌పి ఎసిపి చంద్రశేఖర్, ఎస్బిఎసిపి రవిందర్‌రాజు, ఎస్‌బి సీఐ లేతాకుల రఘుపతిరెడ్డి, హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, మహిళా స్టేషన్ ఇన్స్‌పెక్టర్ దుర్గ, ఎస్ఐలు తోట మహేష్, గడ్డం నరేందర్‌రెడ్డి, తాండ్ర వివేక్, భాస్కర్‌రెడ్డి, చంద్రమోహన్, నారాయణతో పాటు సిసిఆర్‌పి, ఐటీకోర్ టీంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై చర్యలకు మాజీ ఎమ్మెల్యే డిమాండ్

**పాపన్నపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఆత్మీయ సమ్మేళనం పేరుతో రోడ్డును పూర్తిగా బ్రేక్ చేసి వాహనదారులకు ఇబ్బందులు కల్గించిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి వెళ్లేందుకు మండలంలోని ఎల్లాపూర్ వంతెన వద్ద రోడ్డును పూర్తిగా బ్రేక్ చేశారని మండిపడ్డారు. డిజిపితో పాటు జిల్లా ఎస్పీ, డిఎస్‌పిలకు రాతపూర్వకంగా ఈ మేరకు ఫిర్యాదు చేసినట్లు శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ర్యాలమడుగులో మాజీ సిడిసి చైర్మన్ సిద్దిరాంరెడ్డి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం ఎల్లాపూర్ వంతెన వద్ద మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రోడ్డును పూర్తిగా బిఆర్ఎస్ శ్రేణులతో ఆక్రమించి అటుగా వెళ్లే ఆస్కారం లేకుండా చేశారని వాపోయారు. మాజీ ఎమ్మెల్యేతో పాపన్నపేట మాజీ జడ్పిటిసి సభ్యులు లింగన్న గారి మల్లప్ప ఉన్నారు.

## గజ్వేల్‌ను సందర్శించిన మహారాష్ట్ర రైతులు



గజ్వేల్‌లో సమీకృత మార్కెట్‌ను పరిశీలిస్తున్న మహారాష్ట్ర బృందం

**గజ్వేల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** సిఎం చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీష్‌రావుల ఆదేశాల మేరకు మహారాష్ట్ర నుండి రైతులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు పెద్దఎత్తున గజ్వేల్ పర్యటనకు విచ్చేశారు. సిఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో మహారాష్ట్రకు చెందిన రైతులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదుల బృందానికి ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి చూపించారు. గజ్వేల్ పట్టణంలోని సమీ కృత మార్కెట్, వైకుంఠధామం, వర్గల్ మండలంలోని సింగాయిపల్లి అటవీ ప్రాంతం, కొం డపోచమ్మ రిజర్వాయర్, కోమటిబండ వద్ద మిషన్ భగీరథ సంప్‌హౌజ్‌లను పరిశీలిం చారు. గోదావరి జన్మస్థలం అయిన మహారాష్ట్రలో నీటి సమస్య ఉండగా అదే గోదావరి నీటిని సముద్రంలో వృధాగా వెళ్ళనివ్వకుండా ప్రతి ఇంటికి గోదావరి జలాలు అందిస్తున్న సిఎం కెసిఆర్ మహా నేత అని మహారాష్ట్రకు చెందిన ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు కితాబిచ్చారు. అనంతరం వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ టిఆర్ఎస్ పా ర్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చి మహారాష్ట్రలో సభలు నిర్వహించిన తర్వాత మహారాష్ట్రకు చెందిన రైతులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూడడానికి క్యూ కడు తున్నారన్నారు. సిఎం కెసిఆర్ దేశాన్ని దశ దిశ మార్చే శక్తి ఉన్న నాయకుడు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, ఇతర రాష్ట్రాలను సైతం తెలం గాణ రాష్ట్రం మాదిరిగానే అభివృద్ధి చేసేందుకే దేశ నాయకత్వాన్ని కోరుతున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి నీరు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. మహారాష్ట్రలో నీళ్ళ కోసం మహిళలు 4 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సి వస్తుందని, తెలంగాణలో ఈ సమస్య లేకుండా కెసిఆర్ చేశారన్నారు. త్రాగునీటితో పాటు పంటల సాగు కోసం భారీఎత్తున ప్రాజెక్టులు నిర్మించి ఇక్కడి రైతులను కెసిఆర్ ఆదుకుంటున్నారని అన్నారు. దేశానికి కూడా కెసిఆర్ అవసరం అని మహారాష్ట్ర నుండి వచ్చిన రైతులు, ప్రజాప్రతి నిధులు, న్యాయవాదులు సిఎం దేశ్‌కి నేత అంటూ నినా దాలు చేశారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీని వాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మహారాష్ట్రకు చెందిన రైతులు మాణిక్ కదం, పవన్ కరోరర్, నాన బాచావ్, వైభవ్ దేష్‌ముఖ్‌తో పాటు మరో పది మంది రైతులు పాల్గొన్నారు.

### మర్కుక్‌లో..

**మర్కుక్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుసుకోవడానికి మహారాష్ట్రకు చెందిన రైతులు, న్యాయవాదులు గురువారం ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్కుక్ మండలం కొండపోచమ్మ రిజర్వాయర్, పంప్‌హౌజ్, రైతు వేదిక, పల్లె ప్రకృతివనం, పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మర్కుక్ రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మహారాష్ట్రకు చెందిన రైతులు, న్యాయవాదుల బృందానికి రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబీమా, రైతుబంధుతో పాటు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, కెసిఆర్ కిట్ లాంటి పథకాల గురించి తెలిపారు. జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, స్థానిక సర్పంచ్ భాస్కర్, ఏఓ నాగేందర్‌రెడ్డి, మహారాష్ట్రకు చెందిన రైతులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



కొండపోచమ్మ రిజర్వాయర్ వద్ద మహారాష్ట్ర రైతులు, న్యాయవాదులు



రిలే దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

## 18వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ నిరాహార దీక్షలు

**రామాయంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలనే డిమాండ్‌తో అఖిలపక్షం నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీనాయకులు మాట్లాడుతూ 18 రోజులుగా మండు టెండలలో రెవెన్యూ డివిజన్ కోసం పోరాటాలు చేస్తుంటే, ఇప్పటివరకు అధికార పార్టీనాయకులు స్పందించకపోవడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. అలాగే ఏప్రిల్ 14వతేదీన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామాయంపేట స్థానిక నాయకులు,ఎమ్మెల్యే, జిల్లా ఇంచార్జి మంత్రి స్పందించి రామాయంపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నామన్న శుభవార్తను తెలియజేయలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి

**రామాయంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** పట్టణంలో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మజీద్‌లో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కంతారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మైనారిటీలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు చింతల యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, ఎంపీటీసీ నాగులు, బీసీ సెల్ జిల్లా కార్య దర్శి విప్లవ్‌కుమార్, మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మధుగౌడ్, జిల్లా కార్యదర్శి బైరం కుమార్, పార్టీ పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటి, బీసీ సెల్ పట్టణాధ్యక్షుడు చింతల స్వామి, శివ, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు బొట్ల బాబు, భాను, మర్కు సతీష్‌సాగర్, కుంట రాకేశ్, లింగం పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



అగ్నిమాపక పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రామాయంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను గురువారం రామాయంపేట అగ్నిమాపక కార్యాలయంలో తహసీల్దార్ మన్నన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫైర్‌స్టేషన్ ఇంచార్జి రాజా వెంకటరెడ్డి, నేరెళ్ల నరేష్ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదం జరగినప్పుడు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వప్న, ఆర్ఐ రాజు, ఫైర్ సిబ్బంది రాకేష్, నవీన్, నర్సాగౌడ్,పలువురు ఉన్నారు.

## కోనాపూర్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**రామాయంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను గురువారం రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దోమ చంద్రకళ ఇమ్మానియల్, ఉపసర్పంచ్ దీపక్‌రెడ్డి, ఎంపీపీ నార్సింపేట బిక్షపతి, రామాయంపేట ఎస్ఐ రంజిత్‌కుమార్, యూత్ క్లబ్ అధ్యక్షుడు జి.రాజేందర్, ఉపాధ్యక్షులు జి.దివాకర్, కార్యదర్శి డి.సురేష్, కోశాధికారి రింకు, గ్రామ వార్డు సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్‌లు, యువకులు పాల్గొన్నారు.

## రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**-రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ రాజేందర్‌రెడ్డి**



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** రెడ్డి ఆత్మీయ సమ్మేళనాలతో ఐక్యత చాటుతామని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ ఒంటరి రాజేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలోని ఇందిరాపురి కాలనీ, నవాబుపేట, సాయినగర్ కాలనీ, మిస్త్రీ కాలనీల్లో ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 28న మెదక్ పట్టణంలోని శ్రీవెంకటేశ్వర గార్డెన్స్‌లో మెదక్ జిల్లా సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డిలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సాయిరెడ్డి, ప్రతినిధులు ప్రభురెడ్డి, బాగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాజిరెడ్డి, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరసన ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు

**కొల్చారం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాలని కోరుతూ గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా దళిత మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో కొల్చారం మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, కిష్టాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జి వడ్ల చంద్రశేఖర్, ఎనగండ్ల శక్తి కేంద్రం ఇంచార్జి సిద్ధిరామిరెడ్డి, మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు ఖలీల్, రాంపూర్ బూత్ అధ్యక్షులు డాకం యాదగిరి, వరిగుంతం బూత్ అధ్యక్షులు అరుణ్‌గౌడ్, జలాల్‌పూర్ బూత్ ప్రధాన కార్యదర్శి దగ్గు ఏసులు, యువ మోర్చా నాయకులు రమేష్, శేఖర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ బూత్ సశక్తికరణ కార్యక్రమం నిర్వహణ

**కొల్చారం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలోని 1వ బూత్‌లో గురువారం బూత్ సశక్తికరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, కిష్టాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జి వడ్ల చంద్రశేఖర్, ఊషయ్య, దుర్గా గౌడ్, సతీష్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసే నైతిక హక్కు సిఎంకు లేదు

**నర్సాపూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** దళితుల పట్ల కక్ష పూరితంగా వివక్ష చూపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే నైతిక హక్కు లేదని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోబిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో దళితులకు ఇచ్చి హామీలు నెరవేర్చి న్యాయం చేయాలని కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా పాల్గొనగా బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, మెదక్ పార్లమెంటరీ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు యాదగిరి, సంగారెడ్డి జిల్లా



నర్సాపూర్ పట్టణంలో బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్సీ మోర్చా అధ్యక్షులు యశ్వంత్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జగన్ తదితరులు ఈ భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈర్యాలీ నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ నుండి ప్రారంభం కాగా నర్సాపూర్ పట్టణ వీదుల గుండా బస్టాండ్ రోడ్డు మీదుగా చౌరస్తా వరకు సాగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, మూడెకరాల భూ పంపిణీ చేస్తానని మాటఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాటతప్పాడని అన్నారు. దళితులకు హామీలు ఇచ్చి అమలు చేకుండా మోసం చేశాడని అన్నారు. దళితులకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నాడని వారు ఆరోపించారు.దళితలను మోసం చేసిన సిఎం కెసిఆర్ కు రాజ్యాంగ నిర్మాత డాక్టరన బిఆర్ అంబెక్గర్ విగ్రమాన్ని ఆవిష్కరించే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేశ్, రాజెందర్, నాయకులు పట్టణ అధ్యక్షులు.ఆంజనేయులుగౌడ్, నాయకులు నీరుడి చంద్రయ్య, బబ్బూరి కృష్ణ పాల్గొన్నారు.

# ఎబివిపి ఆధ్వర్యంలో రక్తదానం

## రక్తదానంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడోచ్చు : సిఐ లక్ష్మిరెడ్డి



అంబేద్కర్, భారతమాత చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన కార్యాక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఐ లక్ష్మిరెడ్డి,షాపూరం శ్రీకాంత్ తదితరులు

**మొయినాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** రక్తదానంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడోచ్చని, రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని మొయినాబాద్ మండల సిఐ లక్ష్మిరెడ్డి అన్నారు. గురువారం మొయినాబాద్ మండలంలోని పద్మావతి గార్డెన్‌లో డా.బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఎబివిపి ఆధ్వర్యంలో ఎబివిపి రాష్ట్రనాయకులు శాపూరం శ్రీకాంత్ అధ్యక్షతన రక్తదానం కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధిలుగా మండల సిఐ లక్ష్మిరెడ్డ హజరయ్యారు, వారు ఏర్పాటుచేసిన డా.అంబేద్కర్ మరియు భారతమాత ఫోటోలకు పూలమాలు వేసి నివాళ్ళు అర్పించి ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఒక ప్రాణాన్ని కాపాడినవారౌతారని, యువత రక్తదానం చేయడానికి ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమం డా.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప నిర్ణయం అని అన్నారు, ఈ రక్తదానం కార్యాక్రమం నవభారత నిర్మాత, రాజ్యాంగ ప్రదాత డా.బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి వాడని, ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు,ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల యువకులు, ఎబివిపి నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు పెద్దఎత్తున 150 మంది యువకులు పాల్గొని ఈ కార్యాక్రమాన్ని విజయవంత చేశారని అన్నారు, రక్తదానం చేసినవారు ప్రాణదానం చేసినట్లు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చి మమల్ని ప్రోత్సహించిన మండల సిఐ లక్ష్మిరెడ్డి, ఎస్సై ప్రణేయ్‌తేజ్‌లకు ప్రత్యేకంగా దన్యవాధాలు తెలిపారు, ముదిగోండ ప్రభాకర్ 35 సార్లు రక్తదానం చేశానని ప్రతి ఒక్కరికి రక్తదాన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.శశిధర్, ఎబివిపి నగర సహాయకార్యదర్శి కావలి శ్రీకాంత్, ఎస్సిసెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాక్షుడు బంటు జ్ఞానేశ్వర్, మాజి ఎంపీటీసి మక్బుల్, నల్లూరి మనికంఠ, సిఎచ్ సాయి, గోపికాంత్, నరేష్ చారి, శ్రీనివాస్, శివ గడ్డం అజయ్, చిల్కూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాడిగళ్ల అశోక్, కాడిగళ్ల విజేయ్ మరియు అంబేద్కర్ సంఘం నాయకులు, మాల స్వామి తధితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌డిను ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలి

**-మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత బీంరాజ్**

**చేవెళ్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

బిఆర్ అంబేద్కర్ ఏ అణగారిన పేద వర్గాల కోసం, ఏ మహిళా హక్కుల కోసం, కార్మికుల హక్కుల కోసం, అర్ధికంగా వెనుకబడిన వర్గా అభ్యున్నతి కోసం రాజ్యాంగంను రాసిన అకాశమంత అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు సూర్తిగా తీసుకోవాలని మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ దేవనూర్ బీంరాజ్ అన్నారు. ఏప్రిల్ 14న బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంను అవిష్కరణను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ దేవనూర్ బీంరాజ్ పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో రాసిన వాటిని సక్రమంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే సరిగ్గా అమలు కాకుండా చూడటం ఎంత వరకు సవంజసమన్నారు. రాజకీయ అవసరాల కోసం సరిగ్గా అమలు చేయడంలేలదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల విగ్రహం కంటే ముందు బడుగు బలహీన పేద వార్గల అభ్యున్నతి కోసం ఇంకా చాలా చేయాల్సి ఉందని, దేవంలో అతిపెద్ద విగ్రహంను స్థాపించి నప్పుడు రాష్ట్ర పేద ప్రజల అర్ధిక స్థితి గతులు మెరుగు పరుచాల్సిన అవశ్యకత ఉందన్నారు. బహుజన పేద వర్గాల ప్రజల అర్ధిక స్థితిగతుల మెరుగుపడకుంటే ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఒట్ట కోసమా లేక సోంత గుర్తింపు కోసమాఅని ప్రశ్నించారు.ఎస్సీ,ఎస్టీ పేద వర్గాలకు మూడు ఎకరాల భూమి పంపకంలో ముందుకు వెళ్లాలని, పేద వర్గాల సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు పట్టా భూములుగా పరిగణించి పట్టా ద్రువపత్రాలు అందజేస్తామని చేప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు అచరణలో పెట్టలేదన్నారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపన హామి 2016లో జరిగిన మేదావుల నిరసన మెరకో దేశానికి దీక్ష చూచిగా ఉండాలనే 2023లో విగ్రహ స్థాపన అమలౌతుందన్నారు. దేశంలో అత్యంత పేద్ద విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషమే కాని అంతకుంటే ఎక్కువ పేదవర్గాలైన ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలకు దగ్గరవ్వాలని సూచించారు.

# ఖమ్మం జిల్లా దుర్ఘటనపై బీఆర్ఎస్ పార్టీ నాయకులపై హత్య కేసు నమోదు చేయాలి

## -గడ్డం శేఖర్ యాదవ్

**శంషాబాద్ ఏప్రిల్13,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన దుర్ఘటనపై ఆ పార్టీ నాయకులపై హత్య కేసు నమోదు చేయాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెనుక ముందు చూసుకోకుండా విచక్షణారహితంగా టపాసులు పేల్చడంతో ఓ గుడిసెకు నిప్పంటించుకుని గ్యాస్ సిలిండర్లు పేలి ఇద్దరు మృతి చెందాడంతో పాటు పలువురు తీవ్రంగా గాయపడిన దుర్ఘటనలో పోలీస్ అధికారులు వెంటనే స్పందించి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆర్భాటం అతి ఉత్సాహం కారణంగా అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని అనేక మంది క్షతగాత్రులై చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.దీనికి పూర్తి బాధ్యత వహించి బీఆర్ఎస్ పార్టీ నాయకులపై హత్య కేసు నమోదు చేయడంతో పాటు బాధితుల కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందజేయాలని శేఖర్ యాదవ్,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## శ్మశానవాటికలో నూతన బోరు మోటర్ ఏర్పాటు

**కొడంగల్,ఏప్రిల్ 13ప్రభాతవార్త**

కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో గల స్మశాన వాటికలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అద్వర్యంలో గురువారం నూతన బోరు డ్రిల్లింగ్ చేపట్టినట్లు మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ తెలిపారు.స్మశానవాటిక ప్రహరిగోడ నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎమ్మెల్యే రూ.1కోటి నిధులు మంజారీ చేసినట్లు తెలిపారు.ఆయా నిధుల నుంచి నూతన బోరు డ్రిల్లింగ్ చేపట్టినట్లు మున్సిపల్ కౌన్సిలర్ తెలిపారు.స్మశానవాటిక అభివృద్ధికి గాను ఎమ్మెల్యే నిధులు మంజారీ చేయడం పట్ల కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరిష్‌రావును మోమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, డిసిసిబి చైర్మన్ పి.క్రిష్టారెడ్డి, నాయకులు మర్పల్లి క్రిష్టారెడ్డి తదితరులు (చేవెళ్ల – ప్రభాతవార్త)

# క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నతస్థితి

**-జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటకమణారెడ్డి**



మాట్లాడుతున్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటకమణారెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** క్రమశిక్షణతో కూడిన విద్యాబ్యాసం ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకట రమణారెడి అన్నారు.మున్సిపాలిటీ కేంద్రంలో గురువవారం వైష్ణవి గార్డెన్స్ లో జరిగిన కార్తికేయ డిగ్రీ,జూనియర్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొనని పట్టుదలతో చదివితే అత్యున్నత శిఖరాలను అదికోహించవచ్చన్నారు.వికలువలు విషయాలతో కూడిన చదువు మనిషికి దారిచూపడంతో పాటు,ఆదర్శంగా నిలబెడుతుందన్నారు.గ్రామీణ ప్రారంతాలకు చెందిన అనేకమంది నేడు ప్రభుత్వంలో సేవలు అందిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు తమ కడుపులు మార్చుకొని తమ పిల్లలను చదివిస్తున్నారని,వారికళను నెరవేర్చాల్సిన భాద్యత విదార్థులపై ఉందన్నారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రెన్సిపాల్ పాండురంగారెడ్డి,డైరక్టర్లు చంద్రకాంత్,వెంకటేశం గౌడ్,రాజేందర్,అద్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాస్మల్లగూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



రాస్మల్లగూడ గ్రామ నూతన కమిటీని అభినందిస్తున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండలంలోని రాస్మల్లగూడ కాంగ్రెస్ గ్రామ కమిటీని గురువారం పార్టీ సీనియర్ నాయకుడు శివరాములు కురవ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ సమక్షంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు కె.రాజేష్‌రెడ్డిని, ఉపాధ్యాక్షుడు డి.వెంకటయ్య, కోశాధికారి ఎం.మహేందర్ తదితర సభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడిని పార్టీ గుర్తిస్తుందని, ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కె.చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ దిక్చూచీ అంబేద్కర్ అందరివాడు

**-నందిగామలో జయంతి వేడుకలకు భారీ ఏర్పాటు**

**నందిగామ ఏప్రిల్13,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ ఒక కులం లేదా ఒక వర్గానికి ప్రతినిధి కాదని ఆయన అందరివాడని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా గురువారం నందిగామ మండల కేంద్రంలో బస్ స్టాండ్ ముఖ్యకూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని భారీ ఎత్తున ముస్తాబు చేశారు. జయంతి వేడుకలకు నీలి రంగు తోరణాల తో అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అంబేద్కర్‌ను అర్థం చేసుకునే విధానంలో మార్పు రావాలని అన్నారు. నందిగామ ముఖద్వారంలో అందరి ఆమోదంతో పున పతిష్టించిన భారీ అంబేద్కర్ విగ్రహం ప్రతి ఒక్కరిలోనూ స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు. అంతేకాకుండా సిఎం కెసిఆర్ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం ,ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతంలో 125 అడుగుల భారీ అంబే ద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియో థెరిపి వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం మూసాపేట గ్రామంలో ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఫిజియో థెరిపి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పలువురు మోకాళ్ల, కీళ్ల నొప్పులు, మెడ నొప్పులు తదితర వ్యాధులకు సంబందించిన చికిత్సలు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డితో పాటు సర్పంచ్ నడిపి లావణ్యరవి,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం దృశ్యం

## ముదిరాజ్ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

**కొల్చారం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** ముదిరాజ్ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని గురువారం మండల కొల్చారంలో జైన మందిరంలో ముదిరాజ్ కులస్తులందరూ హాజరై ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులుగా పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది నర్సింలు, ఉపాధ్యక్షులుగా రంగంపేటకు చెందిన సార యాదగిరి, కొంగోడ్‌కు చెందిన దగ్గు మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కొల్చారం గ్రామానికి చెందిన చింతలగారి కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ మండలంలోని ముదిరాజ్‌లను ఐక్యం చేస్తూ ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి, పురోగతికి, సంక్షేమానికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికరంగాల్లో పురోభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిర్దేశించుకున్న లక్ష్యాలను నెరవేర్చడంలో తగిన రీతిలో బాధ్యతాయుంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

**-టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు**

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం యూటీఎఫ్ కార్యాలయం కేవల్ కిషన్ భవన్ ముందు సంఘం పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాబోయే వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతలు నిర్వహించేలా చొరవ తీసుకోవాలని కోరారు. కోర్టు కేసు నెపంతో విద్యారంగంలో ఉన్న అనిశ్చితిని కొనసాగించడం సరైంది కాదని, ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటివరకు టీఎస్‌యూటీఎఫన విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం మడమ తిప్పని పోరాటం చేసిందని, అధికారులను, ప్రభుత్వ పెద్దలను మెప్పించి అవసరమైతే ఉద్యమం ద్వారా ఒత్తిడి పెంచి ఎన్నో సమస్యల పరిష్కారానికి మార్గం చూపిందని తెలిపారు.రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించి ముందుకు నడిపింది టీఎస్‌యూటీఎఫ్ సంఘమేనని తెలిపారు. కలిసొచ్చే సంఘాలను కలుపుకొని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీని నిర్మించిందన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్, శేఖర్, ఏషయ, హవేళిఘనపూర్ అద్యక్షులు సీతల్‌సింగ్, మెదక్ మండల ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు

**-మెదక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చింతల నర్సింలు**

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మెదక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చింతల నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేడి మధుసూదన్‌రావు తెలి పారు. గురువారం మెదక్ పట్టణంలోని శ్రీ సరస్వతి కాన్వెంట్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. అనం తరం చింతల నర్సింలు ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు అంద జేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కర్నె ప్రభాకర్, ప్రిన్సిపాల్ సుమిత్ర, డైరెక్టర్లు దత్తు, శ్రీవిద్య స్కూల్ టీచర్లు పద్మలత, పోచయ్య, కుమార్, జమీల్, మౌనిక, శోభా, గంగాధర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన ప్రసాద్ హత్యకు గురికావడంతో స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నేత గుండ్ల మహేందర్‌రెడ్డి స్పందించి బొల్లారంలోని సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ పరిశ్రమ వారితో మాట్లాడి ప్రసాద్ తండ్రి బాలరాజ్‌కు 40 వేల రూపాలయ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ పరిశ్రమ ప్రతినిధి బీఆర్ఎస్ రాజుకు, సిబ్బందికి, గుండ్ల మహేందర్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అందిరిందయ్య శీనయ్య...

## -మొన్న గులాభీ...నిన్న కమలం కండువా

**నందిగామ ఏప్రిల్13,ప్రభాతవార్త :** నిన్నగాక మొన్న నందిగామ మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీ య సమ్మేళనంలో గులాభీ కండువా వేసుకున్న నందిగామ గ్రామపంచా యతీ వార్డు మెంబర్ భర్త ,బిజెపి నాయకుడు గడ్డమీది శ్రీనివాస్ గురువా రం తమ స్వంతగూటికి చేరారు.బీఆర్ఎస్ పార్టీలో సిఎం కెసిఆర్ ప్రవేశపె దుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరి గులాభీ కండువా వేసుకున్నానని విలేఖర్ల సమావేశంలో భాహాటంగా చెప్పిన శ్రీనివాస్ తెల్లారిందే తడువు ప్లేటు ఫిరాయించి బిజెపి అగ్రశ్రేణి నేతలతో కలిసి కాశాయపు కండువా వేసుకొని పోజు ఇవ్వడం సర్వత్రా చర్చనీయం శమైంది.పూటకో పార్టీ మారుస్తూ పబ్బం గడిపే జంప్ జిలానీలోస్తున్నా రు.నాయకులు తస్మాత్ జాగ్రత్త అని రాజకీయ విశ్లేషకులు బహటంగా చెబుతున్నారు.ఏది ఎమైన నిన్న గులాబీ పార్టీ పాట పాడి విందు వినోదా లు....మర్నేమో నిన్న బిజెపి కమంలో చేరి కాషాయ కండువ వేసుకోవ డంపై నందిగామలో చర్చనీయాంశమైంది.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**తలకొండపల్లి ఏప్రిల్13,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ముస్లిం మైనారిటీ సొదరులు రంజాన్ ఉపవాస దీక్షలో భాగంగా బుధవారం సాయంత్రం ముస్లింసొదరులకు ఇఫ్తార్ విందును బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకుంటూ ఆత్మీయంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహమాన్,వెల్జాల్ జామియా మజీద్ కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్,జామియా మజీద్,ఇమాయ్ మహమ్మద్ ఇంతియా జ్,మైనారిటీ యువకులు సోదరులు,మొహమ్మద్ సమద్,దస్తగిర్, రషీద్, ఆరిఫ్,అబ్బాస్,సుభాన్,షఫీ,రహీం,రైతు సమన్వయ అధ్యక్షుడు నరేందర్ గౌడ్,గ్రామ కార్యదర్శి శరత్,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,వార్డు సభ్యులు యాదయ్య,శ్రీరామ్,విజయ్ కుమార్,పెంటయ్య గౌడ్,జంగయ్య, బుచ్చ య్య,నాయకులు విష్ణువర్ధన్ యాదవ్,విజయ్ రెడ్డి,బోస్ వెంకటయ్య, కృష్ణయ్య,శ్రీకాంత్,మోహన్, లాల్,రాజు గుప్తా,సుధాకర్,రాజు, అంజి, జాఫ ర్,అజార్,జానీ, చెన్నకేశవులు, సుల్తాన్ ,సాయి, మల్లేష్, శ్రీరాము లు,శేఖర్,రఫీక్, రహీం, ఖయ్యూం సోహెల్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి ఏప్రిల్13,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబు ల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా గురువారం నిరుపేద కుటుంబానికి చెందిన కటికే మహేందర్,కాకి జంగిలి ఇంటి నిర్మాణం కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇసుక,సిమెంట్, తదితర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,ఉప సర్పంచ్ ఏన్నం మోహన్ రెడ్డి,నాయకులు జానయ్య,యువ నాయకుడు బోదాసు,నరసింహ, కుమార్,తదితరులు పాల్గొన్నారు.


కెసిఆర్, హరీష్‌రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## సిఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం

**నంగునూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మండుటెండలో గోదావరి నీళ్లతో కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపిన ఘనత సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకే దక్కుతుందని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జేపీ తండాలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు సర్పంచ్ బిక్షపతినాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అలాగే లచ్చులాచెరువు కాళేశ్వరం నీళ్లతో నిండడంతో ప్రత్యేకపూజలు నిర్వహించి గంగమ్మ తల్లికి, పెద్దమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధే ధ్యేయంగా గోదావరినీళ్లతో చెరువులను, కుంటలను నిండుకుండలా నింపుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఎడ్ల జ్యోష్ణ నరసింహారెడ్డి, అంజనేయులు, కనకవ్వ, రంగవ్వ, నీలా మమతా రామా భాస్కర్, సంపత్, సంజీవ్, సంపత్‌నాయక్, నరేష్‌కుమార్, కృష్ణమూర్తి, లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, మల్లేష్ నాయక్, రమేష్, రాజు, పర్శరాం, నర్సింలు, లక్ష్మీ, సీపే విజయ, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు న్యాయం చేయాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకారులు

**తొగుట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా నిర్వాసిత గ్రామాలైన ఏటిగడ్డ కిష్టాపూర్, వేముల ఘాట్, లక్ష్మాపూర్, పల్లె పహాడ్, రాంపూర్, ఎర్రవెల్లి, సింగారం, తుక్కాపూర్, తొగుట గ్రామాల్లోని 800 మంది మత్స్య కార్మికులు జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని గురువారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆయా గ్రామాల్లోని 76 నీటి వనరులు, కుంటలు, చెరువులు మల్లన్నసాగర్‌లో కలిసిపోవడంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయి కుటుంబాలతో సహా రోడ్డున పడ్డారని తెలిపారు. నేటికి 4 వేల మంది మత్స్యకార్మికులు సంఘంలో సభ్యత్వంకోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి మత్స్యకార్మికులకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చిక్కుడు స్వామి, కార్యవర్గసభ్యులు చిక్కుడు ఉప్పలయ్య, గోపని రమేష్, నర్సింలు, బోయిని బాలరాజు, కొంగరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం దేవస్థానంలో రామరాజుకు సన్మానం


రామకోటి రామరాజును సన్మానించి తలంబ్రాలు అందజేస్తున్న ఏఈఓ

**గజ్వేల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** పట్టణానికి చెందిన రామకోటి రామరాజు భద్రాచలం దేవస్థానం ప్రత్యేకంగా ఆహ్వానించి వేద పండితులు, అధికారులతో కలిసి సీతారాముల శాలువాతో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఏఈఓ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రామకోటి రామరాజు అపర రామదాసుగా గుర్తించామని, వీరి సేవ అమోఘమని, అందుకే వీరికి వంద కిలోల ముత్యాల తలంబ్రాలను అందించినట్లు తెలిపారు. శ్రీరామ అంటే సకల శుభాలు కలుగుతాయని, అలాంటి నామాన్ని ప్రతి ఒక్కరితో లిఖింపజేస్తూ వారి కోసం శ్రీ రామకోటి భక్తసమాజం ధార్మిక సేవా సంస్థను స్థాపించి గత 25 సంవత్సరాల నుండి ఉచితంగా రామకోటి పుస్తకాలను అందిస్తూ భక్తిని చాటుకున్న విషయాన్ని గమనించి కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం అద్భుతంగా నిర్వహించినందుకు వారిని సన్మానించినట్లు తెలిపారు. గజ్వేల్ పట్టణానికి వంద కిలోల తలంబ్రాలు తీసుకువస్తున్న ఘనత రామకోటికే దక్కిందని భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణ, దేవాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన అర్చకులు రామశాస్త్రి, కత్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయంలో పూజలు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**గజ్వేల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 9 గంటలకు వాసుదేవ పుణ్యాహవచనము, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, ధ్వజారోహదణం, భేరిపూజ, దేవతాహ్వానము, రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ 14వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు నిత్య పూజ, సాయంత్రం 6 గంటలకు స్వామివారి ఎదుర్కోలు, రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 8 గంటలకు శ్రీసీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణమహోత్సవం ఉంటుందన్నారు. 15వ తేదీన ఉదయం నిత్య పూజ, సాయంత్రం పొన్నసేవ, నంది వాహన సేవ, రాత్రి 1గంటలకు భద్రకాళిపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు, 16వ తేదీ ఆదివారం నిత్యపూజలతో పాటు తెల్లవారుజామున 5 గంటలకు అగ్నిగుండము దాటుట, గరుడసేవ, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, 17వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుండి నిత్యపూజ, తెల్లవారు జామున 4 గంటలకు స్వామివారి పుష్ప రథోత్సవం, ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి, చక్రతీర్థం, రాత్రి 8 గంటలకు పుష్పయాగము దేవతోద్వాసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు, మఠం నవీన్‌కుమార్, దేశపతి రాజశేఖరశర్మ, మఠం శివకుమార్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నేతలు నేతి శ్రీనివాస్, కళ్యాణ్‌కార్ నర్సింగరావు, సుంకరి బాల్‌కుమార్, జంగం రమేష్‌గౌడ్, తూం శ్రీధర్, నాగేందర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు

**మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మెదక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చింతల నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేడి మధుసూదన్‌రావు తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలోని శ్రీసరస్వతి కాన్వెంట్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. అనంతరం చింతల నర్సింలు ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కర్నె ప్రభాకర్, ప్రిన్సిపాల్ సుమిత్ర, డైరెక్టర్లు దత్తు, శ్రీవిద్య స్కూల్ టీచర్లు పద్మలత, పోచయ్య, కుమార్, జమీల్, మౌనిక, శోభా, గంగాధర్ పాల్గొన్నారు.

# దేశంలో ప్రజల జీవనాధారం వ్యవసాయమే

### జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ


మాట్లాడుతున్న రోజాశర్మ

**చిన్నకోడూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కువగా ప్రజలు వ్యవసాయంపైనే అధారపడి జీవనం సాగిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక ప్రదర్శనతో గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన గత ప్రభుత్వాల మాటలు పక్కనబెట్టి సిఎం కెసిఆర్ వ్యవసాయం పండుగ అనే రోజులకు తీసుకవచ్చారని తెలిపారు. వ్యవసాయశాఖ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తే రైతులకు మంచి పంట దిగుబడి వస్తుందన్నారు. రైతులు వ్యవసాయశాఖ అధికారుల సేవలు వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అబ్బిరెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు పాపయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, యాదవ్, శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**అయిల్‌ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి**

రైతులు ఆయిల్‌ఫామ్ మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ సూచించారు.

మండల పరిధిలోని చంద్లాపూర్‌లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి మాట్లాడారు. ఆయిల్‌ఫామ్ సాగుతో మంచి లాభాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం సబ్సీడిపై మొక్కలను పంపిణీ చేస్తుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళరవిగౌడ్, ఎంపిటిసి దుర్గారెడ్డి, గ్రామశాఖ బిఆర్ఎస్ నేత లింగం, రైతులు పాల్గొన్నారు.


వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి తిప్పారం గ్రామస్థులు

## నిధులిచ్చి గ్రామాభివృద్ధికి సహకరించండి : సర్పంచ్

కొండపాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరి చేసి సహకరించాలని సర్పంచ్ కర్రె లక్ష్మి రాజయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును గురువారం హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలిసి కోరారు. అదే విధంగా తిప్పారం శివారులో ఉన్న మల్లన్న సాగర్ కట్ట పైకి వెళ్ళేందుకు ర్యాంకు నిర్మాణం చేయాలని కొరగా, అందుకు స్పందించిన మంత్రి ర్యాంపు నిర్మాణం కోసం అధికారులకు అదేశాలు ఇచ్చినట్లు అమరేందర్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ కోరె వీరాంజనేయులు, నాయకులు బూసిరెడ్డి మల్లారెడ్డి, కోరె ఈశ్వరయ్య, కోరె కుమార్, గడ్డం నర్సింలు, నెరెళ్ళ బ్రహ్మాచారి, బుర్ర అశోక్ పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**గజ్వేల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం సప్తదశ 17వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైనట్లు ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం సాయంత్రం 6 గంటల నుండి సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, ఉత్సవ అనుజ్ఞాపూర్వక విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనములు, రక్షాబంధనము, దీక్ష స్వీకారము, మృత్సంగ్రహణము అంకురార్పణ, అఖండ దీపారాధన, మంగళ శాసనము, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద గోష్ఠి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. అలాగే 14వ తేదీన ధ్వజారోహణము, డోలోత్సవము, 15వ తేదీన వసంతోత్సవము, ఎదుర్కోళ్ళ ఉత్సవం, 16వ తేదీన శ్రీవారి కళ్యాణ మహోత్సవం, 17వ తేదీన శ్రీవారి పుష్పరథోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## కీళ్ల నొప్పులకు హోమియోపతి వైద్యం శ్రేయస్కరం

గజ్వేల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త): కీళ్ల నొప్పులకు హోమియోపతి వైద్యం అత్యంత శ్రేయస్కరమని హంస హోమియో మెడికల్ కళాశాల, పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో హోమియోపతి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి తీవ్రతను బట్టి వైద్యులను సంప్రదించాలని, అందుకు భిన్నంగా వ్యవహరించి పెయిన్ కిల్లర్ లాంటి మాత్రలు వినియోగిస్తే కిడ్నీలపై ప్రభావం చూపుతుందన్నారు. హంస మెడికల్ కళాశాల వారు పేదలకు ఉచితంగా హోమియోపతి వైద్యం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు, హోమియోపతి వైద్య కళాశాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి వెలుగును వినియోగించుకోవాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి

**దుబ్బాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** కంటివెలుగు శిబిరాన్ని వార్డులోని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆరోగ్య కరమైన చూపు పొందాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి అన్నారు. దుబ్బాక పట్టణ పరిధిలోని 1వ వార్డులో కేసీఆర్ స్కూల్లో కంటి వెలుగు కేంద్రాన్ని వార్డు కౌన్సిలర్ నిమ్మ రజిత గిరితో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి గురువారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1వ వార్డులోని ప్రజలు తమ కళ్ళను పరీక్షించుకోవాలన్నారు. అవసరమైన వారికి మందులు, కళ్ళద్దాలు ఉచితంగా అందజేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, 8వ 20వ వార్డు కౌన్సిలర్ లు దుబ్బాక బాలకృష్ణ గౌడ్, లొంగ రాజవ్వ లచ్చయ్య, కంటి వెలుగు క్యాంపు సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి, నందాల శ్రీకాంత్, దేవుని చంద్రయ్య, ఆర్‌పిలు పలువురున్నారు.

## పంచాయతీరాజ్ మినిస్టర్ అసోసియేషన్

### అధ్యక్షుడిగా శంకర్ ఎన్నిక

**అల్లాదుర్గం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** పంచాయితీరాజ్ మినిస్టర్ అసోసియేషన్ అల్లాదుర్గం యూనిట్ ఎన్నికల్లో ఎంపీపీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శంకర్‌ను అల్లాదుర్గం మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అల్లాదుర్గం యూనిట్ ఎన్నికల్లో పెద్దశంకరంపేట, రేగోడ్, అల్లాదుర్గం మండలాలకు సంబంధించిన మినిస్టీరియల్ సిబ్బంది ఎన్నికల్లో పాల్గొన్నారు. జనరల్ సెక్రటరీగా ఎ. రమేష్ (రేగోడ్)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రిటైర్డ్ పర్యవేక్షకులు ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవచారి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన శంకర్ మాట్లాడుతూ తనను అధ్యక్షులుగా ఎన్నుకున్న మినిస్టీరియల్ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందిరి సమస్యల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటి అందరి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించే విధంగా తన వంతు ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.

## కొండపోచమ్మ రైతు ఉత్పత్తిదారుల సమావేశం

**మర్కుక్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** రైతు వేదికలో గురువారం కొండ పోచమ్మ రైతు ఉత్పత్తిదారుల సంస్థ పలు మండలాల పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు మిహిర్ కుమార్ పరియల్ హాజరై మాట్లాడుతూ ఈ సంఘాల ద్వారా గ్రామాల్లో ఉన్న యువకులకు వృత్తి నైపుణ్యాలను తెలుపవచ్చు అన్నారు. అనంతరం మర్కుక్ మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులే యజమానిగా, వాటాదారులు ఉంటే ఈ సంఘాలలో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. చైర్మన్ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల వారు ఎఫ్‌సిఓల ద్వారా వ్యవసాయానికి కావాల్సిన పనిముట్లు, పరికరాలు, పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు తెచ్చుకుంటే ఆర్థిక భారము తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సిఈఓ మధుకర్, నాగపూరి, కొమురవెల్లి, జగదేవ్‌పూర్, మర్కుక్, తొగుట, రాయపోల్ చైర్మన్లు, సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు : బిఆర్ఎస్ నేత

**కొండపాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ కొందరివాడు కాదు ఆయన అందరివాడని తిప్పారం బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, వార్డు సభ్యులు ఈసాల కర్ణాకర్ అన్నారు. గురువారం గ్రామంలోని అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని అందుకు తన వంతుగా వేడుకలకు రూ॥ 15 వేలను అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు భోగి కర్ణాకర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు దారి చూపిన మహనీయుడన్నారు. ఆర్థిక వెసులుబాటు ఉన్న బహుజనులు పే బ్యాక్ ద సొసైటీ నినాదానికి కట్టుబడి ఉండాలని కోరారు. జీవితాంతం బహుజనులకోసం పోరాటం చేసిన ఆయన జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. సామాజిక రుగ్మతలను పారదోలడానికి కృషి చేసిన నాయకుడన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నడిబోడ్డున 125 అడుగుల ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొరె చరణ్, నాయకులు అశోక్, కొమురయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేయాలి : ఎసిపి


కుకునూరుపల్లి స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న గజ్వేల్ ఎసిపి రమేష్

**కొండపాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** పోలీసు శాఖలో పని చేస్తున్న మన మంతా మన ఆరోగ్యాలు కాపాడుకుంటు ప్రజలకు సేవ చేయాలని గజ్వేల్ ఎసిపి రమేష్ పోలీసు సిబ్బందికి పిలుపు నిచ్చారు. గురువారం కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఒక పోలీస్ అఫీసర్‌ను నియమించాలన్నారు. గ్రామంలోని ప్రజలతో కలసి మెలిసి ఉంటు గ్రామస్తులకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ పుష్పరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**కోహెడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన కోల చంద్రయ్యగౌడ్ కొద్ది రోజుల క్రితం మరణించడంతో గురువారం కోహెడ గౌడ సంఘం అధ్వర్యంలో బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చి బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు కొయ్యల పర్శరాంగౌడ్ మాట్లాడుతూ మండల పరిధిలోని గౌడ కులస్తులకు గౌడ సంఘం అండగా నిలుస్తుందన్నారు. గౌడ కులస్తుల అభ్యున్నతికి పాటుపడుతూ సంఘం ఇతరులకు అదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో నిరుపేద గౌడ కులస్తులను అదుకోవడానికి మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొమ్మగాని శివకుమార్‌గౌడ్, తాటిపాముల సత్యనారాయణగౌడ్, సుదగోని యాదగిరిగౌడ్, తాటిపాముల సాంబయ్యగౌడ్, తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, సుధగోని మధుగౌడ్, తాటిపాముల ప్రవీణ్‌గౌడ్, మధునాల సాయిబాబుగౌడ్, బద్దిపడగా నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం...

**కొండపాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల బుచ్చయ్య ఈ నెల 11వ తేదిన ఉదయం 7 గంటలకు పశువులు మేపటం కోసం వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళి రాత్రి అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులందరు ఊరు చుట్టు పక్కల, బంధువుల వద్ద, చుట్టు పక్కల గ్రామాల్లో వెతికిన అచూకి లభించలేదని అతని కుమారుడు దున్నపోతుల చంద్రయ్య గురువారం ఫిర్యాదు చేయడడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి కలర్ చామన చాయ, ఎత్తు 5 ఆడుగులు, తెల్లని దొతి, చొక్క, రుమాలు ధరించి ఉన్నడని తెలిపారు. ఇతని అచూకి తెలిసిన వారు కుకునూరుపల్లి ఎస్సై 8712667345 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# బిసిలను అణగదొక్కుతున్న సిఎం కెసిఆర్

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్


వంటిమామిడిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

**ములుగు, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** బిసిలు రాజకీయంగా ఎదగకుండా సిఎం కెసిఆర్ అణగదొక్కుతున్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి నరేందర్‌లు అన్నారు. ములుగు మండల పరిధిలోని వంటిమామిడిలో బిజెపి ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు బబ్బూరి స్వామి అధ్యక్షతన పల్లె పల్లెకు ఓబిసి గడప గడపకు బిజెపి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నలగామ శ్రీనివాస్, కదారి నరేందర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 60 శాతం ఓబిసి వర్గాల వారిని కెసిఆర్ మోసం చేస్తున్నాడన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్స్ ఉన్నా బిసిల కోటాను 10 శాతం తగ్గించి 23 శాతానికి కుదించారన్నారు. బిజెపి బిసి వర్గాలకు మొదటిసారి కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబిసిలకు స్థానం కల్పించారని, బిసిల కోసం వెంచర్ క్యాపిటల్ ఫండ్, నేషనల్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పోరేషన్, ప్రధాన మంత్రి మత్స్యసంపద యోజన వివిధ పథకాలను బిసి వర్గాల వారి ఎదుగుదలకు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి జిల్లా కార్యదర్శి తలారి లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మన్నె శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కట్ట భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు సద్ది కృష్ణారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పల్లె రమేష్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన యాదగిరి, బిజెవైఎం మండల అధ్యక్షుడు మల్యాల స్వామి, బిజెవైఎం మండల ఉపాధ్యక్షుడు తీగుళ్ళ సాయికిరణ్, బోగ మల్లేష్, బద్రి భాస్కర్, పల్లె నవీన్, సత్యనారాయణ, మల్లంపల్లి కనకయ్యయాదవ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**నంగునూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** 'కంటివెలుగు'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం నంగునూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరంలో కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, అశా కార్యకర్తలు ఎడ్ల సోమిరెడ్డి, కోల సునీత మహేందర్‌గౌడ్, రహీమ్‌పాషా, కృష్ణరెడ్డి, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, చౌడుచెర్ల జయపాల్‌రెడ్డి, కోల మహేందర్‌గౌడ్, వెంకటరెడ్డి, కోల సతీష్‌గౌడ్, డాక్టర్ రాగుల శివకిషోర్‌రెడ్డి, రచ్చ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం 'కంటివెలుగు' : ఎంపిపి, జడ్‌పిటిసి

**బెజ్జంకి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకం పేదలకు వరం లాంటిదని ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత అన్నారు. గురువారం మండల పరిధిలోని వడ్లూరులో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ నలువాల అనితతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పోతారం గ్రామం నుంచి రెడ్డికుంటపల్లి గ్రామానికి రూ.10 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎంపిడిఓ దమ్మని రాము, సర్పంచ్ జేరిపోతుల రజిత, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దుంబాల రాజా మహేందర్‌రెడ్డి, నాయకులు పోతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కంటివెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి లకావత్ మానససుభాష్ అన్నారు. గురువారం మండలంలోని పోతారం గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరు ఈ కంటి వెలుగు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని సాయిలు, ఎంపిటిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రొబిషన్ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు...**

హుస్నాబాద్ పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషన్ కాలాన్ని నాలుగు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ క్రమబద్ధీకరణ చేసిన నేపథ్యంలో వారికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యదర్శులు స్థానిక ఎంపిపి లకావత్ మానససుభాష్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మానస కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 118 సర్వే నంబర్‌లో గల భూమిని గీత కార్మికులకు కేటాయించాలి

**తొగుట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగాపూర్ శివారులోని 118 సర్వే నంబర్‌లో నాలుగుఎకరాల నాలుగుగుంటల భూమి గత వీఆర్వోల తప్పిదం వల్ల గీత పారిశ్రామిక సహకార సంఘం పేరున నమోదు కావాల్సిన భూమి 2 బిహెచ్‌కే పేరిట నమోదైందని లింగాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అల్వాల కృష్ణగౌడ్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు బిక్కనూరు శ్రీశైలం అన్నారు. గురువారం తొగుట తహశీల్దార్ జాహిర్‌కు వినతిపత్రం అందజేశారు. 2 బిహెచ్‌కేను తొలిగించి సంఘం పేరిట నమోదుచేసి గీతకార్మికులకు న్యాయంచేయాలని వారు కోరారు.

## బద్దిపడగలో ఎంఎండిపి కిట్ల పంపిణీ

**నంగునూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం బోధకాలు వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎంఎండిపి కిట్లను సర్పంచ్ వేముల కొండలరెడ్డి పంపిణీ చేశారు. కిట్లో డబ్బు, మగ్గు, సబ్బులు, టవల్, ఆయిట్‌మెంట్ బ్యాగుతో కలిపి ఆరు వస్తువులతో కూడిన కిట్టును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బోధకాలు వ్యాధి గ్రస్తులకు కిట్లను అందిస్తుందన్నారు. ఎంపిటిసి ఎడ్ల జోష్న, పంచాయతీ కార్యదర్శి రమేష్, డిఆర్ఎస్వీ కో ఆర్డినేటర్ పర్శ రాములు, సూపర్‌వైజర్ వెంకటరమణ, ఎపిఎం లక్ష్మణచారి, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, మహేందర్, లింగంగౌడ్, ఎఎన్ఎం దేవమణి, అశా కార్యకర్త సంగీత తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు : ఎస్ఐ


ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఐ తోట మహేష్

**హుస్నాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఉన్నత చదువులతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీచైతన్యపాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఇండియన్ నేషనల్ టాలెంట్ ఒలంపియాడ్ సెకండ్ లెవల్ ఫలితాలలో రెండు, మూడు, నాలుగువ బహుమతులు సాధించగా ఐదవ బహుమతి ఇద్దరు విద్యార్థులు సాధించారని వారితో పాటు ఇంకో ముగ్గురి విద్యార్థులకు స్పెషల్ ప్రైజులు, మరో 28 మందికి కన్సోలేషన్ బహుమతులు, 67 మందికి గోల్డ్ మెడల్స్, 11 మందికి జామెంట్రీ బాక్స్‌లు, 12హెడ్ సెట్స్, 7 వ్యాక్యూమ్ ఫ్లాస్క్, 3ఆర్ట్ కిట్స్, 1స్మార్ట్ వాచ్‌తో పాటు మరో 60 మందికి ప్రశంసాపత్రాలు, 80 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు వచ్చాయని, ఈ ఫలితాలలో 147 మంది విద్యార్థులు అర్హతసాధించడం అభినందించాల్సిన విషయమన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్ఐ తోట మహేష్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం లక్ష్మన్‌రావు, ఆర్ఐ రాజు, కోఆర్డినేటర్ లక్ష్మినాయుడు డీఎన్, సతీష్, ఇంచార్జ్ నిరోష, టిఎస్‌వో ఇంచార్జీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ


విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్ అలియన్స్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన సర్ సివి రామణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ర్యాంకులులు సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కాయిత నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రోజున పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు వడిచర్ల సూర్య వర్ధన్, మడద ఉదయ్‌కుమార్, గుడాల యశ్వంత్, హర్షవర్ధన్‌లను ఆయన అభినందించి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎజెడ్ ఫౌండేషన్

**ములుగు, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీచేస్తూ వారికి బాసటగా నిలుస్తున్నారు ఎజెడ్ ఫౌండేషన్ చైర్మన్ మహ్మద్ జుబేర్‌పాషా. గురువారం ములుగు మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఎజెడ్ ఫౌండేషన్ చైర్మన్ మహ్మద్ జుబేర్‌పాషా, గ్రామ సర్పంచ్ బాలమల్లేష్, బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా బిసిసెల్ అధ్యక్షుడు చెట్టి సురేష్‌గౌడ్‌తో కలిసి 50 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోగిని రవి, ఆసిఫ్, శ్రీకాంత్, ప్రభు, వెంకటేష్, విష్ణు, సత్యం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతికి భారీ ఏర్పాట్లు

**జహీరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీంరావు అంబేద్కర్ 132వ జయంతి ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్, విశ్రాంత ఉపాధ్యాయులు మొగులయ్య గౌతం ఒక ప్రకటలో తెలిపారు. శుక్రవారం ఉదయం జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమం ఉంటుదన్నారు. సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా గల అంబేద్కర్ భవనం వరకు ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ శోభ యాత్ర నిర్వహిస్తామన్నారు. శోభ యాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటలతో ఊరేగింపు ఉంటుందన్నారు. అంబేద్కర్ జయంతిని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని అంబేద్కర్ అభిమానులు, వివిధ దళిత సంఘాల నాయకులు, బాధ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని మొగులయ్య గౌతం వినతి చేశారు.

### అనాథ పిల్లలకు నిత్యావసర సరుకుల పంపిణీ



అనాథ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కంగ్టి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు లేని ఇద్దరు అనాథ పిల్లలకు కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్, శంకరంపేట మాజీ ఎంపిపి అధ్యక్షులు విగ్రాం రామాగౌడ్, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్‌లు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన జలీల్ అనాథ పడుతున్న అవస్థలను విగ్రాం రామాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌ల దృష్టికి తీసుకుపోగా స్పందించిన నాయకులు గురువారం ఇద్దరికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను, రంజాన్ మాసానికై కొంత నగదును పంపిణి చేశారు.

### బంధాలు గుర్తు చేస్తున్న బలగం సినిమా

**ఝరాసంగం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** సమాజంలో కానరాకుండా పోతున్న బంధాలు, బంధుత్వాలు, ఆత్మీయతలను బలగం సినిమా యాదికి తెస్తోంది. సినిమా చూసి చెడిపోకురా అనే పెద్దోళ్లే ఇప్పుడు బలగం సినిమా చూడాలని సూచిస్తున్నారు. బుధవారం రాత్రికి మండలంలోని మేదపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల చైర్మన్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్‌పై బలగం సినిమాను ప్రదర్శించారు. గ్రామస్థులందరూ మూకుమ్మడిగా సినిమాను చూశారు. సినిమా కథనం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుందని సినిమా చూసిన ప్రతి ఒక్కరు కన్నీళ్లు పెట్టుకోవడాన్ని ఉదహారించవచ్చు. తమ జీవితంలో జరిగిన అనుభవాలను గుర్తుకు వచ్చేలా కథనం ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బలగం సినిమాతో కొన్ని కుటుంబాలైన కలిసిమెలిసి ఉంటాయని చెప్పడం అతిశయోక్తి కాదని చెప్పవచ్చు.

### బీదర్ బిజెపి అభ్యర్థిని సన్మానించిన నాయకులు



సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**జహీరాబాద్/న్యాల్‌కల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** కర్ణాటకలోని బీదర్ అర్బన్ నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఈశ్వర్ సింగ్ ఠాకూర్‌ను గురువారం జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈశ్వర్ సింగ్ ఠాకూర్ జహీరాబాద్, న్యాల్‌కల్ మండలం మీదుగా కర్ణాటకలోని బీదర్ పట్టణానికి వెళుతున్న తరుణంలో నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. మే 10వ తారీఖున కర్ణాటక శాసన సభ ఎన్నికలు జరుగనున్నాయి. కార్యక్రమంలో బిజెపి నాయకులు పూల సంతోష్, విశ్వనాథ్ యాదవ్, బంటూ విశ్వనాథ్, న్యాల్‌కల్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లేశ్, నాయకులు ఓంకార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం అంబేద్కర్‌కు ఘన స్వాగతం



ప్రకాశం అంబేద్కర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, ఢిల్లీ వసంత్ దృశ్యం

**జహీరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 14న భారత రత్న, రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని హైద్రాబాద్‌లో 132 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు వచ్చిన అంబేద్కర్ మనవడు ప్రకాశం అంబేద్కర్‌కు మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో ఉత్సవ కమిటి తరపున సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్‌లు ఘనంగా స్వాగతం పలికారు. హైద్రాబాద్‌లోని హోటల్ మ్యారీడ్ గోల్డ్‌లో ప్రభుత్వం తరపున ప్రకాశం అంబేద్కర్‌కు వసతి ఏర్పాటు చేశారు. అంతకు ముందు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టులో ప్రకాశం అంబేద్కర్‌కు ఢిల్లీ వసంత్, తన బృంధం సభ్యులతో ఘనంగా స్వాగతం పలికారు.

### చదువును ఇష్టపడి చదవాలి

**జిల్లా విద్యాధికారి రాధాకిషన్**

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువును ఇష్టపడి చదవాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ తెలిపారు. గురువారం మండల పరిధి ఖాజాపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆట, పాటల రూపంలో విద్యార్థులకు పాఠాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతం పరిశుభ్రంగా ఉందని ఉపాధ్యాయులను ప్రశంసించారు. విదుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యా ధికారిని సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు నర్సంగరావు, ఉపాధ్యాయులున్నారు.

**బైజూస్ ఎగ్జామ్‌ప్లాన్‌తో హైదరాబాదీకి గేట్ మొదటి ర్యాంకు**

బైజూస్ ఎగ్జామ్ సన్నాహేల ద్వారా హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి గౌతమ్ గుడిమెళ్ల దేశం మొత్తం గర్వించే విధంగా గేట్ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. తద్వారా రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాడు. ప్రస్తుతం ప్రభుత్వ పరిశోధనా సంస్థలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న గౌతమ్ కృషి అంకితభావం పట్టుదలతో ఈ ర్యాకుని సాధించాడు.

# ఆలయ భూముల్లో ఈద్గా నిర్మాణం పనులు ఆపాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, ఏప్రిల్13 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో అనంత పద్మనాభ స్వామి 774 సర్వే నెంబర్‌లో దేవాలయానికి సంబంధించిన భూమి మొత్తం సుమారు 18 ఎకరాలని, ఈ భూమిలో అక్రమంగా ఈద్గా నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నారని, ఈ ఈద్గా నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని బజరంగ్ దళ్, బీజేపీ నాయకులు సుభాష్‌చంద్ర, ధర్మ ప్రచార రాష్ట్ర కోకన్వీనర్ పవన్ కుమార్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు, బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతారెడ్డి, వార్డు సభ్యులు జగన్‌రెడ్డిలు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరం పద్మనాభ స్వామి దేవాలయ భూమికి సంబంధించిన సుమారు రెండు కోట్ల విలువచేసే ప్రభుత్వ ఆలయ భూముల్లో ఈద్గా నిర్మాణం ఎలా చేపడుతారని ప్రభుత్వ అధికారులను నిలదీశారు. కొందరి కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దేవాలయానికి సంబంధించిన భూమిలో ఈద్గా నిర్మాణం చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మైనార్టీలకు ఏవిధంగా స్థలం కేటాయించాలని మండిపడ్డారు. జిన్నారం తహశీల్దార్ దశరథ్‌సింగ్ రాథోడ్‌కు ఫిర్యాదు చేసినా నిర్మాణ పనులు ఆపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, ఇప్పటికైనా ఈద్గా నిర్మాణ పనులు ఆపకుంటే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే దీనిపై స్పందించి ఈద్గా నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరారు. లేనియెడల విశ్వహిందు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు దేవాలయ భూములను కాపాడాలని ధర్నా నిర్వహించి ఆర్డీవో నాగేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారక రవి జిల్లా కార్యదర్శి, ప్రభుగౌడ్ భజరంగ్ దళ్ జిల్లా గోరక్షక, ఉదయ్ కుమార్ మైత్రి ఫౌండేషన్ చైర్మన్, సురేష్ ఎర్ర మధుసూదన్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, ఖండా ధర్మ జాగరణ ప్రముఖ్ వెంకటేశ్, కురుమ శేఖర్, రణధీర్ గౌడ శక్తి కేంద్రం ఇంచార్జి, బండమీది రాజు, కుమ్మరి సాయికుమార్, విక్కీ, కుమ్మరి ప్రవీణ్ కుమార్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం సేకరణ జరగాలి : కలెక్టర్

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకూడదు**
**- జిల్లాలో 209 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా యాసంగి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా ఆయా శాఖల అధికారులు ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం యాసంగి ధాన్యం కొనుగోళ్ళపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, సీఈఓలు, ఐకెపి సీసీలు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలన్నారు. తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకుండా పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 209 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, జిల్లాలో 2,07,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అంచనా కాలదన్నారు. అవసరం ఉన్న చోట, ధాన్యం పండించే ప్రతి గ్రామంలో డిమాండ్ ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ఏఈఓను ఇంచార్జిగా నియమించామని, అదేవిధంగా ఒక విఆర్ఏ ఉంటారని, వీరిపై సూపర్‌వైజర్ అధికారులు ఉంటారని తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, నీడ కోసం షెడ్, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటి వసతులు ఉండాలన్నారు. పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను సమకూర్చుకోవాలని, అవసరమైన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే టాబ్ ఎంట్రీ చేయాలని, 72 గంటలలోపు ధాన్యం డబ్బులు రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, డిఎస్ఓ వనజాత, డిసిఓ ప్రసాద్, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, మార్కెటింగ్ అధికారి, సివిల్ సప్లై ఎస్‌డిఎం సుగుణభాయ్, వనయవసాయ శాఖ జెడి నరసింహారావు, ఏఓలు రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, రైస్ మిల్లర్లు, ప్యాక్ కేంద్రాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న నరహరిరెడ్డి దృశ్యం

### గ్రంథాలయాల్లో అందుబాటులో ఆన్ డిమాండ్ పుస్తకాలు

**-జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నరహరిరెడ్డి**

**ఝరాసంగం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** గ్రామాల్లోని గ్రంథాలయాల్లో ఆన్ డిమాండ్ పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయని, పాఠకులకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నరహరిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నరహరిరెడ్డి మండల కేంద్రమైన ఝరాసంగంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నరహరిరెడ్డి పాఠకులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పాఠకులకు అవసరమైన ఆన్ డిమాండ్ పుస్తకాలను అందుబాటులో తెస్తున్నామన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, గ్రంథాలయ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

### మండల పరిషత్‌లో కార్యదర్శుల సంబరాలు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** జూనియర్ పంచాయితీ అధికారులగా విధులు నిర్వహిస్తూ నాలుగు సంవత్సరాలు పూర్తి కావడంతో జూనియర్ పంచాయతీ అధికారులు గురువారం సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వెంకట్‌రెడ్డితో కలిసి కార్యదర్శులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కేక్‌ను ఒకిరికి ఒకరు తినిపించుకుని సంతోషాలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### సిపిఐ పార్టీ నుంచి దుర్గయ్య సస్పెండ్

**నర్సాపూర్, ఏప్రిల్ 13 .ప్రభాతవార్త:** సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నర్సాపూర్ మండల కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నర్సాపూర్ మండలం నత్నాయపల్లి గ్రామానికి చెందిన జాజాల దుర్గయ్యను సిపిఐ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్ తెలిపారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో దుర్గయ్య ను సిపిఐ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తు తీర్మాణం చేశారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్ మాట్లాడుతూధర్మారం ప్రభుత్వ భూముల్లో పేదల పక్షానా నిలబడకుండా దుర్గయ్య డబ్బులకు అమ్ముడు పోయి పేద ప్రజలకు అన్యాయం చేసేవిదంగా వ్యవహరిస్తునాడని అన్నారు.

### నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం : మాజీ మంత్రి మోహన్‌బాడు

**జోగిపేట, ఏప్రిల్, 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, ఉద్యోగ ఉపాధి కల్పన విషయాలను పక్కనపెట్టి వారికి గొర్రెలు, బర్రెలతోనే సరిపెడుతుందని మాజీ మంత్రి, బిజెపి రాష్ట్ర నాయకులు పి.బాబూమోహన్ విమర్శించారు. గురువారంనాడు అందోలులో బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో చేపడుతున్న పల్లెపల్లెకు బిజెపి-ఇంటింటికీ బిజెపి కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం బిసిలనేకాకుండా అన్నివర్గాలను మోసం చేస్తుందని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇస్తూనే ఆ పేపర్ల లీకేజిలకు పాల్పడుతుందన్నారు. మరి కేంద్రంలో మోడీ హయాంలోని బిజెపి ప్రభుత్వం ఓబిసిల అభ్యున్నతికి ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలను చేసిందని, అవన్నీ ప్రజలకు వివరంగా తెలియచెప్పేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నరెందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా సహాయ ఇంచార్జ్ అట్లూరి రామక్రిష్ణ, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి గడీల శ్రీకాంత్, బద్దం మహిపాల్‌రెడ్డి, అందోలు అసెంబ్లీ కన్వీనర్ ఉదయ్‌బాబూమోహన్, నవీన్‌లు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

### ప్రయాణికుడికి బ్యాగును అందించిన ఆర్టీసి అధికారులు

**బ్యాగులో ll లక్షల విలువ గల సామాగ్రి**



ప్రయాణీకుడికి బ్యాగ్‌ను అప్పగిస్తున్న ఆర్టీసి అధికారులు

**సదాశివపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** 11 లక్షల విలువ గల లగేజిని ఆర్టీసి బస్సులో మరిచిపోయి దిగిపోయిన ప్రయాణీకుడికి ఆర్టీసి అధికారులు తిరిగి బ్యాగ్‌ను అప్పగించిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. జహీరాబాద్, సదాశివపేట డిపోల ఆర్టీసి కంట్రోలర్ జె బొంతప్ప కథనం ప్రకారం... జహీరాబాద్ డిపోలో ప్రయాణీకుడు రవి రాథోడ్ సదాశివపేట వరకు టికెట్ తీసుకుని ప్రయాణిస్తున్నాడు. తనతో పాటు తెచ్చుకున్న లేగేజిని బస్సులోనే మరిచిపోయి సదాశివపేటలో హడావిడిగా దిగిపోయాడు. బస్సు అక్కడి నుంచి వెళ్లిన తరువాత తన లగేజి గుర్తుకు వచ్చి విషయాన్ని కంట్రోటర్ దృష్టికి తెగా ప్రయాణీకుడు తన టికెట్‌ను సైతం బస్సు దిగగానే పారేయడంతో ప్రయాణీకుడు చెప్పి సమయం, బస్సులో మహిళా కండక్టర్ అని తెలుసుకున్న కంట్రోలర్ చరవాణి ద్వార మహిళా కండక్టర్‌ను సమాచారం ఇవ్వగా బస్సులోనే లగేజి ఉన్నట్లు గురించి తిరుగు ప్రయాణంలో సదాశివపేట డిపో కంట్రోలర్‌కు బ్యాగను అందించగా సదరు ప్రయాణీకుడికి బ్యాగను అందించి అందరిచే శభాష్ అనిపించుకున్నారు. బ్యాగులో 11లక్షలవిలువ చేసే బాండ్ పేపర్లు ఉన్నట్లు ప్రయాణీకుడు రవిరాథోడ్ పేర్కొన్నారు.

# కార్యకర్తలకే బిఆర్ఎస్‌కు బలం : ఎమ్మెల్యే

**పాపన్నపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని మెదక్ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామ శివారులోని ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనకార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాడక ముందు అన్ని కష్టాలే ఉండేవని, తెలంగాణ ఏర్పడ్డాక కష్టాలన్నీ కడతేరిపోయాయన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు రైతులు, పేదల కష్టాలు తెలుసని అందుకే రైతులు, పేదలు కష్టాలకు లోనుకాకుండా సంక్షేమ పథకాలు (రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, 24 గంటల విద్యుత్ సరఫరా తదితర) అమలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి వేలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.



ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**-ఎమ్మెల్యేకు సమస్యల సెగ**

ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తన ప్రసంగాన్ని ముగించిన వెంటనే పలు గ్రామాల మహిళలు స్టేజి వద్దకు చేరుకుని ఆసరా, ఒంటరి మహిళ తదితర ఫించన్లు మంజూరు అయినా తమకు అందడం లేదని కొందరు, తమకు అర్హత ఉన్నా ఫించన్లు మంజూరు కాలేదని మరో కొందరు, డ్వాక్రా రుణాలు చెల్లించినా మంజూరు కావడం లేదని మరి కొందరు మహిళలు సమస్యలను వెల్లగక్కారు. ఆత్మీయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఇంచార్జి ఎమ్మెల్సీ మల్లేశం తన ప్రసంగాన్ని మమ అనిపించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. మండలంలోని ఎల్లాపూర్ నుంచి బైక్ ర్యాలీతో, కార్లలో నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రికి కేసిఆర్‌కు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలకు అనుకూలంగా నినాదాలు చేస్తూ సభ స్థలి వరకు చేరుకున్నారు. గాంధార్పల్లి చౌరస్తాలో ఎమ్మెల్యేకి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు షర్మిల, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు కుమ్మరి జగన్, ఏడుపాయల ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అశోక్, పాపన్నపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు బెజుగం శంకర్, పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్

### ఓటర్ల జాబితా నుండి తొలగించిన పేర్లను పునఃపరిశీలించాలి : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వివిధ కారణాల వల్ల ఓటర్ల జాబితా నుండి తొలగించిన పేర్లను మరో సారి క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓలు, తహశీల్దార్లు, (ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ)లతో ఎన్నికల జాబితా, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో ఓటరు జాబితా నుండి తొలగించిన వాటిని పునఃపరిశీలించాలన్నారు. అర్హులైన ఏ ఒక్కరి పేరు జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని సూచించారు. మృతిచెందిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించే విషయంలోనూ రెండు సార్లు వివరాలను సరి చూసుకోవాలని తెలిపారు. తొలగించిన ప్రతి ఓటరు పేరును సంబంధించి స్పష్టమైన కారణాలు, ఆధారాలను పొందుపర్చాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరుపకుండా, రికార్డులను ధృవీకరించుకోకుండా జాబితా నుండి ఓటర్ల పేర్లు తొలగించకూడదని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో తమ పేరును తొలగించాలని అర్హులైన ఏ ఒక్క ఓటరు నుండి ఫిర్యాదులు రాకుండా జాబితా పకడ్బందీగా, పూర్తి పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓలు నగేష్, రమేష్‌బాబు, అంబాదాస్, తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

**-ఒకరు మృతి-ఇద్దరికి గాయాలు**

**న్యాల్‌కల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందగా మరో ఇద్దరు గాయాలకు గురైన సంఘటన పోలీసు ఠాణా పరిధిలోని ముంగి గ్రామ శివారులో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఎస్ఐ వినయ్‌కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గంగ్వార్-అల్లాదురం రోడ్డుపై ముంగి గ్రామ శివారులోని ఎస్ఎల్ఆర్ ఫంక్షల్ హాల్ ఎదురుగా కారు (ఏపి 23ఎసి 1314), టివిఎస్ మోపెడ్ (ఏపి 23 ఎకె 5827)ను ఢీకొంది. ప్రమాదంలో వీరన్న స్వామి అక్కడికి అక్కడే మృతి చెందగా శివలీల, శివానిలు గాయాలకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వినయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

### కుంభమేళ పనులను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్



కుంభమేళా పనులపై చర్చిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**న్యాల్‌కల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులోని పంచవటి క్షేత్రం పరిసరాల్లో గల గల మంటూ ప్రవహిస్తున్న మంజీరా నది తీరంలో ఈ నెలలో ప్రారంభం కానున్న కుంభమేళ పనులపై గురువారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి పర్యవేక్షించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఆయా శాఖల అధికారులతో చర్చించారు. కుంభమేళకు పెద్ద సంఖ్యలో భక్తులు, నాగ సాధువులు వస్తారని, భక్తులకు, సాదువులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భక్తులు, సాధువులు మంజీరాలో చేసే పుణ్యస్నానాల ఏర్పట్లను ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారాలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సకల మత స్థాపిత సద్గురువు కాశీనాథ్ బాబ, జడ్పీ సిఈఓ సిహెచ్ ఎల్లయ్య, ఆర్‌డిఓ రమేష్‌బాబు, తహసీల్దార్ అంటోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఇఫ్తార్ విందులో మెదక్ ఎమ్మెల్యే



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలని మంజీరా గార్డెన్స్‌లో గురువారం సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ మాసాన్ని పురష్కరించుకుని ముస్లి మైనార్టీ సోదరులకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని కొనియాడారు. స్థానిక సర్పంచ్ గురుమూర్తిగౌడ్, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు నిజాం, జాకీర్, బాబర్, మహేందర్‌గౌడ్, కిషన్‌రెడ్డి, శివయ్య, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు నేషనల్ మీన్స్-కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనాలకు ఎంపికఅయిన కావేరి, అభిరాం, వైష్ణవి, శ్రీహర్షిత, సాయితేజ, శివాజిల విద్యార్థులను ఆమె అభినందించారు.



నర్సాపూర్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, గాలి అనిల్‌కుమార్ తదితరులు

నర్సాపూర్, ప్రభాతవార్త